
## మేయర్‌గా అజయ్ యాదవ్ బాధ్యతల స్వీకరణ

**బోడుప్పల్, జులై 17 (ప్రభాతవార్త) :** బోడుప్పల్ నగర పాలక సంస్థ మేయర్‌గా తోటకూరి అజయ్ యాదవ్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమీషనర్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్‌గౌడ్, మేయర్ తండ్రి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జి తోటకూరి వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు, కార్పోరేటర్ పోగుల నర్సింహ్మారెడ్డి, మేయర్ తల్లి, మాజీ సర్పంచ్ తోటకూరి లక్ష్మి యాదవ్, కార్పోరేటర్ చందర్‌గౌడ్, చీరాల నర్సింహ్మా, కొత్త దుర్గమ్మ, సుమన్ నాయక్, నాయకులు కొత్త కిషోర్‌గౌడ్, పొన్నం రవిగౌడ్, పొన్నం వెంకటేష్ పాల్గొన్నారు.


బోడుప్పల్ మేయర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తోటకూరి అజయ్ యాదవ్



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## ఘనంగా పండుగల సాయన్న జయంతి

**తాండూరు, జూలై 17, ప్రభాతవార్త :** తాండూరులో పండుగల సాయన్న జయంతి వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. పండుగల సాయన్న జయంతి వేడుకలను పురస్కరించుకొని బుధవారం పట్టణంలో బిఎస్పీ కన్వీనర్ సత్యమూర్తి ఆద్వర్యంలో సాయన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ.. పండుగల సాయన్న చేసిన వీరత్వాన్ని కొనియాడారు. ఆనాటి నిరంకుశ నిజాం అధికారులను ఎదిరించి తన సొంత పాలన వ్యవస్థను ఏర్పాటు చేశారని అన్నా రు. సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించేందకు పండుగల సాయన్న ఎంతో కృషి చేశారని తెలిపారు. అన్యాయాన్ని ఎదురించేందుకు విరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలరాజ్, క్రాంతి, కృష్ణయ్యగౌడ్, ప్రవీణ్‌కుమార్, బాలు పాల్గొన్నారు.


పండుగల సాయన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


పల్లకిసేవలో పాల్గొన్న నీరటి తన్వీరాజ్ ముదిరాజ్

## భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి

### భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

**శంషాబాద్, జూలై 17, ప్రభాతవార్త** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శంషాబాద్ మున్సిపల్ మండల పరిధిలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వెండికొండ సిద్దేశ్వరాలయం పాత పోలీస్‌స్టేషన్ సమీపంలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం శాతం రాయులోని సీతారా మచంద్ర దేవాలయం మండలం అమ్మపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం రామంజపురంలోని శ్రీబాలాజీ దేవాలయం స్వామివారి అభిషేకం పల్లకిసేవ నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మపల్లి దేవాలయంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్ ముదిరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అత్యంత ప్రాశస్త్యమైన తొలి ఏకాదశి పండుగను ప్రజలందరూ నూతన ఉత్సాహంతో జరుపుకోవాల ని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కొడంగల్‌లో ఘనంగా ఏకాదశి వేడుకలు


ఆలయంలో విష్ణుసహ స్రనామ పారాయణం చేస్తున్న

**కొడంగల్, జులై 17 ప్రభాతవార్త** ఆషాడశుద్ద ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ వెంకటేశ్వర దేవాలయంలో ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం స్వామి వారికి విశేష అలంకరణలతో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అధ్యాత్మిక ధార్మిక సేవా సమితి అద్వర్యంలో విష్ణు సహస్రనామ అఖండ పారాయణం, లలిత సహస్ర శతకలష పూజలను నిర్వహించారు. సాయంత్రం భక్తుల సందర్శనంతో కుంకుమార్చన, రాత్రి సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఏకాదశి ఉపవాస దీక్షలతో స్వామివారిని దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్, వెంకటరత్నం, నందారం ప్రశాంత్ తదితరులు తెలిపారు.

## అద్రాస్‌పల్లిలో వంట గ్యాస్ సిలిండర్ లీక్ చెలరేగిన మంటలు..బాలికకు గాయాలు


వంట గ్యాస్ సిలిండర్ లీక్‌తో ఏర్పడిన మంటలు

**శామీర్‌పేట, జూలై 17, ప్రభాతవార్త**

అద్రాస్‌పల్లి గ్రామంలోని నారని కుమార్ ఇంట్లో ప్రమాదవశాత్తు వంట గ్యాస్ (సిలిండర్) లీక్‌తో రూమ్‌లో ఒక్క సారిగ మంటలు చెలరేగటంతో బాలికకు (అమ్మాయికి) స్వల్ప గాయాలు అయినట్లు, ఆ కిచెన్ రూమ్‌లోని ఆహార సంబంధిత వస్తువులు, సామాగ్రి దగ్గం అయినట్లు బాధితులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం మూడుచింతలపల్లి మండలంలోని అద్రాస్‌పల్లి గ్రామంలో నారని కుమార్ ఇంట్లో ఈ సంఘటన చోటుచేసుకుంది. అద్రాస్‌పల్లి గ్రామానికి చెందిన నారని కుమార్ ఇంట్లో వంట గదిలోకి కూతురు వెళ్లి టీ పెట్టటానికి వంట గ్యాస్ వెలిగించగ వెంటనే సిలిండర్ వద్ద మంటలు ఏర్పడినట్లు, గ్యాస్ లీక్‌తోనే మంటలు ఏర్పడినట్లు దీంతో ఆ మంటలతో స్వల్పంగ గాయపడిన కూతురును కుటుంబ సభ్యులు అప్రమత్తమై సమీప ఉద్దెమర్రి గ్రామంలోని ప్రైవేట్ హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తీసుకవెళ్లి చికిత్సలు చేయించినట్లు తెలిపారు. వంట గ్యాస్ లీక్ సిలిండర్‌కు మంటలు చెలరేగటంతో కుటుంబ సభ్యులు భయబ్రాంతులకు గురయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు, స్థానికులు పలువురు స్పందించి సిలిండర్ వద్ద అంటుకున్న మంటలను ఇసుక వేసి, నీటిని చల్లి (ఆర్పించారు) చల్లార్చారు. అయితే పెను ప్రమాదం తప్పిందని ప్రాణాపాయం నుంచి కుటుంబ సభ్యులు బయట పడటం జరిగింది. అయితే వంట గ్యాస్ లీక్‌తోనే ప్రమాదం జరిగినట్లు, సిలిండర్ పేలితే పెను ప్రమాదం సంభవించి ఉండి ప్రాణాపాయం జరిగి ఉండేదని పలువురు భావించారు. దీంతో పలువురు పెను ప్రమాదం తప్పిందని పలువురు ఊపిరిపీల్చుకున్నారు. అద్రాస్‌పల్లి గ్రామంలో వంట గ్యాస్ లీక్ కావటం, మంటలు ఏర్పడటంతో గ్రామ ప్రజలు ఈ విషయం తెలుసుకుని ఉలిక్కి పడ్డారు. గ్రామస్థులు అంత సమాచారం అందుకుని సంఘటన స్థలానికి చేరుకుని విషయం తెలుసుకుని భయబ్రాంతులకు గురయ్యారు. ఈ సంఘటన అద్రాస్‌పల్లి గ్రామంలోనూ, పరిసర గ్రామాల్లోనూ అందరిని కలవరపర్చింది.

# కులమతాలకతీతంగా పవిత్ర మొహర్రం

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### పది రోజుల పాటు గ్రామాల్లో పండుగ వాతావరణం

**కొత్తూర్, జూలై 17, ప్రభాతవార్త :** కులమతాలకతీతంగా అందరూ కలిసి జరుపుకునే వేడుకకు పీర్ల పండుగ అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం మొహర్రం సందర్భంగా కొత్తూర్ మండలంలోని ఇన్ముల్‌నర్వ జెపి దర్గాలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక ప్రార్థనలో నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... గ్రామాల్లో నాటి కాలం నుండి నేటి వరకు కూడా కులమతాలకతీతంగా సోదరభావంతో పీర్ల పండుగను ఘనంగా జరుపుకుంటారన్నారు. మొహర్రం కర్బలా మైదానంలో జరిగిన యుద్ధంలో మహ్మద్ ప్రవక్త మనుమడు ఇమాం హుస్సేన్ బలిదానాన్ని స్మరిస్తూ ముస్లింలలోని ఓ వర్గం ఏటా మొహరం వేడుకలు నిర్వహించడం సంప్రదాయంగా వస్తుందని వివరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొత్తూర్ మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, నందిగామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహా, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, రవికుమార్‌గుప్తా, దేవేందర్, కుమార్‌గౌడ్, నందిగామ, కొత్తూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

### కొడంగల్‌లో..

**కొడంగల్, జూలై 17 ప్రభాతవార్త** మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తు హిందు-ముస్లీం సోదరులు ఐక్యమత్యంగా మొహర్రం పండుగ ఉత్సవాలను 10 రోజులుగా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మొహర్రం ఉత్సవాల్లో భాగంగా బుధవారం పీర్లతో అలై-బలై ఆడుతు ఆటాపాటల తో హోరెత్తించారు. ఇమామ్‌ఖాసీం, హుస్సేన్-హుస్సేన్ పీర్ల సవారీతో గ్రామాల్లో పండుగ వాతావరణం ఏర్పడింది. ప్రజల ఐక్యతను చాటే పీర్ల పండుగ ఉత్సవాలను చిన్నపెద్ద తేడా లేకుండా నిర్వహించారు. కొడంగల్ పట్టణంలోని జామా మసీదు, ఆర్యనగర్ తదితర ప్రాంతాలతో పాటు మండల పరిధిలోని హస్నాబాద్, రావులపల్లి, అంగడిరాయిచూర్, టేకుల్‌కోడ్, అన్నారం, రుద్రారం, అప్పాయిపల్లి, ఊడిమేశ్వరం, నాగారం, పెద్దనందిగామ, చిన్ననందిగామా, పర్సాపూర్ తదితర గ్రామాల్లో ప్రతిష్టించిన పీర్లతో యువకుల అలై-బలై, మహిళలు బొద్దెమ్మల ఆటాపాటలతో ఘనంగా నిర్వహించి బుధవారం నిమ్మజ్జనం చేశారు. మొహర్రం వేడుకల్లో భాగంగా మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మాజీ ఉపసర్పంచ్ ఎస్‌ఎం. గౌసన్‌లు పీర్లకు దట్టీలు కప్పుతు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా ఎంఐఎం నాయకులు ఎస్‌బీ. గుల్షన్ అద్వర్యంలో ప్రజలకు షర్బత్‌ను పంపిణీ చేశారు. అన్నారంలో బారాఇమాం, హుస్సేన్-హుస్సేన్ తదితర పీర్లను గుంటంలో ఉంచి అగ్గిపై నుంచి ఊరేగింపు నిర్వహించారు.

### చెన్‌గోముల్‌లో..

**పూడూరు, జూలై 17 , ప్రభారవార్త ;** పూడూరు మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లో బుధవారం మొహర్రం (పీర్ల పండగను) భక్తులు ఘనంగా జరుపుకున్నారు. కులమతాలకు అతీతంగా జరుపుకునే ఈ వేడుకలకు గతవారం రోజుల క్రింద మండలంలోని చెన్‌గోముల్, అంగడి చిట్టంపల్లి, మన్నెగూడ, పూడూరు, ఎన్కెపల్లి, కంకల్, నిజాంపేట్ మేడిపల్లి, సోమన్‌గుర్తి, మంచన్‌పల్లి, తుర్క ఎన్కెపల్లి, పెద్ద ఉమ్మెంతాల్ తదితర గ్రామాల్లోని మసీదుల్లో పీర్లను ప్రతిష్ఠించారు. మొహర్రం పండగ సందర్భంగా చుట్టుప్రక్కల గ్రామాలవారు ఒక గ్రామం నుండి మరో గ్రామానికి పీర్లతోపాటుగా వెళ్లికులమతాలకు అతీతంగా ఆలింగనం చేసుకొని సోదర భావం పెంపొందించుకునేందుకు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకునే ఆనవాయితీ నేటికీ కొనసాగుతోంది. ఇందులో భాగంగానే మండల పరిధిలోని చెన్‌గోముల్ గ్రామానికి చెందిన గందపు లాల్‌సాహెబ్, లాల్ సాహెబ్ అనే రెండు పీర్లను బుధవారం ఉదయం 4గంటల ప్రాంతంలో ఎత్తి గ్రామంనుండి ఆటలు ఆడుకుంటూ సవ్వారీతో అంగడి చిట్టంపల్లి గ్రామానికి చేరాయి. అక్కడ ఈ పీర్లకు సోదరుడిగా భావించే ఆ గ్రామానికి చెందిన లాల్‌సాహెబ్ అనే పీరును దర్శించుకొని గ్రామంలోని మతపొల్ల చేదుబావిలో కదులుతున్న నీటిని తిలకించేందుకు వెల్లాయి. అనంతరం ఆలాయ్‌భలాయ్ తీసుకొని చెన్‌గోముల్ చేరుకున్నాయి. సాయంత్రం అంగడి చిట్టంపల్లికి చెందిన లాల్‌సాహెబ్ అనేపీరు చెన్‌గోముల్ చేరుకొని తన సమీపబంధువులుగా భావించే హుస్సేనుహలం, భీంఫాతిమాలతో పాటు చెన్‌గోముల్‌కు చెందిన లాల్‌సాహెబ్‌లను దర్శించుకొని ఆలింగనం చేసుకుంది. అనంతరం గ్రామంలో వీధివీధిన కలి య తిరుగుతూ డప్పుచప్పుల్లమధ్య హాయ్‌దోయ్ దూలా బోలా అంటు భక్తులు వేడుకలను జరుపుకున్నారు.

ఈ వేడుకలను తిలకిం చేందుకు కద్మూరు, రేగడిమామిడిపల్లి, కుత్బుల్లాపూర్, బార్లావుపల్లి, పోతిరెడ్డిపల్లి, మేడిపల్లి కలాన్, మే డికొండ, బాకాపూర్ తదితర గ్రామాల ప్రజలు భారీఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా కుడుక, ఊదుబెల్లం, దట్టీలతో పీర్లకు మొక్కులు తీర్చుకున్న భక్తులు ఆశన్న, ఊశన్న, ఆలావ ఆట, పాటలతో అలరించారు. ఉత్సవాల సందర్భంగా ఆయా గ్రామాల్లో దుకాణాలు వెలిశాయి.


జాహంగీర్ పీర్ బాబాలకు దట్టీలు సమర్పించేందుకు వెళ్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


మొహర్రం వేడుకల్లో పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం


మొహర్రం ఉత్సవాల్లో పాల్గొన్న ప్రజలు


పూడూరు గ్రామంలో పీర్ల విన్యాసాలు

## ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ

# కాంగ్రెస్‌కే సాధ్యం

### రూ.31వేల కోట్లు రైతు రుణమాఫీకి నిధులు కేటాయింపు

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం, జులై 17, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ ప్రభుత్వం పదేండ్లు అధికారంలో ఉండి రైతులకు చేసిందేమి లేదని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి విమర్శించారు. ఇబ్రహీంపట్నం ప్రజాభవన్‌లో బుదవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒకొక్కటిగా నెవేరుస్తుందన్నారు. ఇప్పటికే 200యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.5 వందలకే వంట గ్యాస్, మహిళలలకు ఉచిత బస్సు సౌకర్యం వంటి హామీలను ఇప్పటికే అమలు చేసిందని చెప్పారు. యాదాద్రి లక్ష్మినరసింహ్మా స్వామి సాక్షిగా ఆగస్టు 15తేది నాటికి రైతులకు రూ.రెండు లక్షల పంట రుణాలను మాఫి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రుణమాఫి చేయనున్నట్లు చెప్పారు. రుణమాఫి అమలుతో కాంగ్రెస్ మరోసారి రైతు ప్రభుత్వంగా నిరూపించుకుందన్నారు. పంట రుణమాఫికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.31వేల కోట్లు కేటాయించిందని అన్నారు. త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కార్డు, పిన్షన్లు అందజేయనున్నట్లు వివరించా రు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని పెండింగ్ ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆర్డిఓను ఆదేశించారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న తహసీల్ధార్ కార్యాలయ నిర్మాణం అదేవిదం గా ప్రభుత్వం డిగ్రీ కళాశాల భవనాలను పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామ ని చెప్పారు. సంబంధిత అధికారులతో మాట్లాడి అవసమైన నిధులు ప్రభుత్వం నుండి మంజూరు చేయిస్తానన్నారు.


విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

### అక్రమాలను ఉపేక్షించేదిలేదు

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో జరిగే అక్రమాలను ఉపేక్షిచేది లేదని హెచ్చరించారు. అక్రమార్కురులు ఏ పార్టీవారైన ఎంతటి వారైన వారిపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నిబంధనలకు లోబడి ఏ పనైన చేసుకోవాలని సూచించారు. ఇబ్రహీంపట్నం రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమిని ఓ మాజి మండల ప్రజాప్రతినిధి తన పేరుపై, తన భినామీ పేర్లపై చేసిన భూకబ్జా తన దృష్టికి వచ్చిందని ఆ కబ్జాపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వెంటనే ఆర్డిఓ అనంతరెడ్డితో ఫోన్ద్వార వివరాలు కనుకున్నారు. చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తన పరిధిలో ఎంతటి వారైన చట్టవ్యతిరేఖ చర్యలకు, అక్రమాలకు పాల్పడి తే ప్రతిక ద్వార తన దృష్టికి తీసుకరావాలని బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విలేకరులకు సూచించారు.



## గ్రామాల్లో ఘనంగా మోహర్రం

**శామీర్‌పేట, జూలై 17, ప్రభాతవార్త**

శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు మోహరం పండుగను ఘనంగ జరుపుకున్నారు. గ్రామాల్లో జరిగిన ఇంటింటా పీర్ల ఊరేగింపులో హిందూ, ముస్లీంలు పాల్గొని పాతియాలు ఇప్పించారు. ఉదయం నుంచి రాత్రి వరకు గ్రామాల్లో మోహరం పండుగ సంబరాలను జరుపుకున్నారు. అయితే ఈ మోహరం పండుగలో ముస్లీంల కన్నా హిందువులే ఎక్కువగా ఈ పండుగను జరుపుకోవటం ఆనవాయితీగా వస్తుంది. గ్రామాల ప్రజలు పీర్లకు పాతియాలు ఇప్పించి మొక్కులు చెల్లించకున్నారు. శామీర్‌పేట మండలం, మూడుచింతలపల్లి మండలాల్లోని గ్రామాల్లో, తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ గ్రామాల్లోనూ మోహరం పండుగను ప్రజలు ఘనంగ జరుపుకున్నారు. మోహరం పండుగ (పీర్లపండుగ)ను సాంప్రదాయబద్ధకంగ కొందరు ఫకీరలు కావటం జరుగుతుంది. దట్టిలు సమర్పించి పాతియాలు ఇచ్చి మొక్కులు తీర్చుకోవటం జరిగింది. గ్రామాల్లో జరిగిన పీర్ల ఊరేగింపులో పిల్లలు, పెద్దలు అందరు కూడ మతాలకు అతీతంగ పాల్గొనటం జరిగింది.


బాబగూడలో మోహరం సందర్భంగా పీర్ల ఊరేగింపు జరిగిన దృశ్యం

## వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 17, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్‌కాలనీలో శ్రీ గిరి వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులు బుధవారం కొబ్బరికాయ కొట్టి స్థానిక కౌన్సిలర్ బి. హరిప్రసాద్‌రావు ప్రారంభోత్సవం చేశారు. కాలనీలోని శ్రీ గిరి ఎంకటేశ్వర స్వామి ఆలయప్రాంగణంలో తొలి ఏకాదశి పర్వదీనం సందర్భంగా స్వామివారికి పూజలు నిర్వహించిన అనంతరం అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన్నట్లు కౌన్సిలర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు బి. హరిప్రసాద్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.


ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజలో పాల్గొన్న హరిప్రసాద్‌రావు తదితరులు

# మారని తెలంగాణ ప్రజల బ్రతుకులు

## కాంగ్రెస్ హామీలు అమలులో నిర్లక్ష్యం : గాలి సంపత్‌యాదవ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 17, ప్రభాతవార్త** తెలంగాణలో ప్రజల బ్రతుకులు మారుస్తామని, ప్రజల్లో మార్పు రావాలని, ప్రభుత్వ మార్పు రావాలని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6గ్యారంటీల అమలులో నిర్లక్ష్యం చేస్తుందని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా రూరల్ బిజెపి అధికార ప్రతినిధి గాలి సంపత్‌యాదవ్ విమర్శించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయటంలో నిర్లక్ష్యం కొనసాగుతుందని అన్నారు. ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టిన విధంగ 6గ్యారంటీలు అమలు చేయటంలో మాటలు తప్ప కార్యచరణ లేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వ మార్పు తప్ప ప్రజల బ్రతుకులు మాత్రం మారని పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చి 7నెలలు దాటినా హామీలు నీటిమూటలేనా అని ఆయన ఎద్దేవా చేశారు. డిసెంబరు 9నుంచి ఈ జూలై 9వ తేదీ వరకు సాధించింది ఏమి లేదని, కరువు తప్ప దక్కింది ఏమి లేదని ఆయన విమర్శించారు. సమయానికి రైతుబంధు, రుణ మాఫీ, ఫింఛన్లు కూడ సకాలంలో అందటం లేదని అన్నారు. విద్యుత్ కోతలు, పంటలకు గిట్టుబాటు ధరలు, బోనస్ అంటూ లేదన్నారు. జర్నలిస్టులకు స్వేచ్ఛలేదని, రైతులకు సాగునీరు లేదని, ఆటో డ్రైవర్లను ఆదుకోవటం లేదని, పారిశుద్యకార్మికులకు సకాలంలో వేతనాలు అందటం లేదని, నష్టపోయిన పంటలకు పరిహారం లేదని, పరిపాలన మీదు పట్టులేదని, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని ఆయన అన్నారు. నేతన్నలకు బకాయిలు లేవని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని గాలి సంపత్‌యాదవ్ డిమాండ్ చేశారు. హామీల అమలులో జాప్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల విసుగుచెందుతున్నారని ఆయన అన్నారు. బిజెపి ప్రజల్లో ఉంటుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతుందని గాలి సంపత కుమార్ స్పష్టం చేశారు.

## నిరుద్యోగుల పాలిట శాపంగా కాంగ్రెస్ ప్రభుత్వం

### బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ మడిగె శ్రీనివాస్

**బొంరాస్‌పేట్, జూలై 17ప్రభాతవార్త** నిరుద్యోగుల పాలిట కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారిందని ఎన్నికల్లో నిరుదోయగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి 8 నెలలు గడుస్తున్నా ఒక్క నోటిఫికేషన్ వేసిన పాపాన పోలేదని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ మడిగే శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన విలేకరుల తో మాట్లాడుతు నిరుద్యోగులు డీఎస్సీ పరీక్షలకు గడువు పొడిగించాలని నెల రోజులుగా ఆందోళన కొనసాగిస్తుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. గ్రెప్-2, గ్రూప్-3 పరీక్షలకు ఒకేసారి నిర్వహించిన ఇబ్బంది ఉండదని డీఎస్సీ గ్రూప్-2 ఒకే రోజు సమయం ఉండడంతో ఏ విధంగా చదువుకోవాలని నిరుద్యోగులు అడుగు తున్నా ప్రభుత్వం నిరుద్యోగుల మాట వినకుండా వాళ్ళపై ప్రేమ ఉన్నట్లు ఎందుకు సవతి తల్లి ప్రేమ చూపిస్తుందో అర్థం కావడం లేదని అన్నారు. నిరుద్యో గులు డీఎస్సీ, గ్రూప్-2 ఒకేసారి నిర్వహిస్తే చదువుకోలేమని పొడగిం చాలని రెండు పరీక్షల్లో సిలబస్ వేరు వేరు ఉంటుందని గడువు విధించాలని కోరుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. నిరుద్యోగులు ఇప్పటివరకు ఎన్నికల కోసం పనిచేసే రివిజన్ కూడా చేసుకోలేదని చెబుతున్నా సిఎం మాత్రం దానికకి ససేమిరా అనడంతో పాటు కోర్టు చిక్కులు వస్తాయి.



మొహర్రం ఉత్సవంలో పాల్గొన్న రాఘవేందర్ గౌడ్

## ఘనంగా మొహర్రం

**మేడ్చల్, జులై 17. ప్రభాతవార్త :** కులమతాలకు అతీతంగా జరుపుకునే మొహర్రం పండుగను మేడ్చల్‌లో ఘనంగా నిర్వహించారు. మేడ్చల్‌లో నిర్వహించిన మోహర్రం పండుగలో మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ రాఘవేందర్ గౌడ్ మారుతి అసోసియేషన్ కమిటి సభ్యులతో కలిసి పాల్గొని పీర్లకు దట్టి సమర్పించారు. మతాలకతీతంగా ప్రజలంతా కలిసి జరుపుకునే ఈ పండుగ గ్రామాల్లో ఐకమత్యాన్ని చాటుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మారుతి అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్ గౌడ్, కోశాధికారి రాజు సాగర్, సభ్యులు అశోక్, షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

## కేదారినాథ్ ఆలయ నిర్మాణ భూమి పూజ

### పూజలో పాల్గొన్న మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్



ఆలయ నిర్మాణ భుమి పూజలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్

**మేడ్చల్, జులై 17. ప్రభాతవార్త :** ఆలయాల ఏర్పాటుతో ప్రజల్లో భక్తి భావన పెంపొందుతుందని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట్ గ్రామ శివారులో బుధవారం కేదార్‌నాథ్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పాల్గొని పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ దర్శనంతో మానసిక ప్రశాంతత ఏర్పాడుతుందని తెలిపారు. ప్రజలు ఐకమత్యంగా ఉండి భక్తి భావంతో మెలగాలని సూచించారు. ఈ గ్రామంలో కేదార్‌నాథ్ ఆలయాన్ని నిర్మించడానికి పూనుకోవడం శుభపరినామమని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, నాయకులు జగన్‌గౌడ్, మల్లికార్జున్ ముదిరాజ్, లక్ష్మారెడ్డి, కుమార్ యాదవ్, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ నిర్మాణ దాతలు పాల్గొన్నారు.

## చౌడాపూర్‌లో ఘనంగా మొహర్రం పండుగ



పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

**చౌడాపూర్ జూలై17,ప్రభాతవార్త :** మొహరం పండుగ సందర్భంగా బుధవారం పీర్లను ఊరేగించి,మొక్కులు తీర్చుకున్నారు.వారం రోజులుగా పీర్ల చావిడిలో ప్రతిష్టించిన పీర్లను నిమజ్జనానికి తరలించారు. చౌడపూర్,మందిపాల్ ,వీరాపూర్ గ్రామ ప్రజలు పీర్ల పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు.సాయంత్రం పీర్ల జాతరలో ప్రజలు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో రోడ్లపై కుక్కల స్వైరవిహారం

### పట్టించుకోని అధికారులు.. భయభ్రాంతుల్లో ప్రజలు

**సిద్దిపేట అర్బన్, జూలై 17, ప్రభాతవార్త:** సిద్దిపేట మున్సిపాలిటీలో వీధి కుక్కలు స్వైరవీహారం చేస్తుండడంతో బాటసారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు. వీధికుక్కలు గుంపులు, గుంపులుగా తిరుగుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుత్తూరు. సిద్దిపేట మున్సిపా లిటీలో కుక్కలు స్వైరవిహారం చేస్తూ ప్రజలను భయాభ్రాంతులకు గురి చేస్తున్నా పట్టించుకునే నాధుడులేడు. ఎంతో మంది బాటసారులు, వాహన దారులు వీధి కుక్కల కాటుకు బలైన సంఘటనలు ఉన్నాయి. కుక్కల భయంతో రోడ్లపైకి రావాలంటే బాటసారులు, వాహనదారులు జంకుతున్నారు.

**వీధి కుక్కలను తరలించండి : కౌన్సిలర్**

సిద్దిపేట పట్టణంలోని వివిధ వార్డుల్లో ఆరుబయట ఆడుకోవడానికి వచ్చిన చిన్నారులపైనా, బాటసారులపై వీధి కుక్కలు వెంబడించి కరుస్తున్నాయని కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం అన్నారు. వార్డులో తిరిగే వీధి కుక్కలను ఎనిమల్‌బర్త్ కంట్రోల్ కేంద్రాలలో ఉంచి వాటిని సంరక్షణ చేయాలన్నారు. లేదా పట్టణానికి దూరంగా ఉన్న ఖాళీ స్థలంలోకి వీధి కుక్కలను తరలించి వాటికి అహారం అందించడానికి సామాజిక సేవా సంస్థలు దాతల సహకారాన్ని తీసుకోవాలన్నారు. కుక్కలకు యాంటీ రాబిస్ ఇంజక్షన్లు వేయాలన్నారు. పశుసంవర్ధక, మున్సిపల్ అధికారులు సమన్వయంతో కుక్కల బెడదను తీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఆషాడ తొలి ఏకాదశి

**న్యాల్‌కల్, జూలై 17, ప్రభాతవార్త:** ఆశాడ తొలి ఏకాదశి పర్వదినాన్ని బుధవారం భక్తులు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. మండలం లోని రాంతీర్థం గ్రామంలోని అతిపురాతనమైన రుక్మిణి సమేత పాండు రంగ స్వామి ఆలయంలో, ముంగి గ్రామ శివారులోని ఆదిలక్ష్మి ఆశ్రమం లోని రుక్మిణి, పాండురంగస్వామి ఆలయాలను మండలంలోని ఆయా గ్రామాల నుంచి భక్తులు చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. రాంతీర్థం ఆలయంలో ఆలయ అర్చకులు నారాయణ మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు

**నేడు ద్వాదశ వేడుకలు...**

మండలంలోని రాంతీర్థం గ్రామంలోని పాండురంగ రుక్మిణి ఆలయంలో ప్రతి ఏటా ఆశాడ తొలి ఏకాదశి, ద్వాదశి పర్వదినాలను గ్రామ భక్తులు ఘనంగా జరుపుకుంటూ ఉంటారు. ఏకాదశి పర్వదినాన్ని ఉపవాస దీక్షలు ఉండి ఆలయంలో రాత్రికి భజనకార్యక్రమాలు నిర్వహించడం, గురువారం ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయం నుంచి అందంగా అలంకరించిన పల్లకిలో స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించుకుని గ్రామంలోని పురవీధుల గుండా భజనలు చేస్తూ పల్లకి సేవ నిర్వహించ డం నవాయితీగా వస్తోంది. ఈ సంవత్సరం సైతం గ్రామంలో పల్లకి ఉరేగింపు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు చేస్తున్నారు.

**చిన్నశంకరంపేట మండలంలో...**

**చిన్నశంకరంపేట, జూలై 17,ప్రభాతవార్త:** మండలంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలు ఆలయాల్లో పూజలు చేశారు. చిన్నశంకరంపేటలోని శ్రీసోమేశ్వరాలయంతోపాటు మండల పరిదిలోని వివిధ దేవాలాయల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను చెల్లించుకున్నారు. సాయంత్రం ఆలయాల్లో ఉపవాసదీక్షను విరమించారు.



ఉద్దెమర్రిలోని శ్రీవేంకటేశ్వరస్వామికి వెండి ఆభరణాలు సమర్పించిన దాతలు, అర్చకుల దృశ్యం

## శ్రీవేంకటేశ్వరస్వామికి వెండి ఆభరణాలు సమర్పణ

**శామీర్‌పేట, జూలై 17, ప్రభాతవార్త**

ఉద్దెమర్రిలోని శ్రీవిష్ణు,శ్రీశివాలయం దేవాలయంలోని శ్రీవేంకటేశ్వరస్వామికి సుమారు లక్ష రూపాయల విలువ చేసే వెండి ఆభరణాలను భక్తులు (దాతలు) పూజలు చేసి సమర్పించారు. బుధవారం ఉదయం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రిలోని శ్రీవిష్ణు,శ్రీశివాలయంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంను భక్తులు దాతలు తుర్కపల్లిలోని ఫార్మా కంపెనీకి చెందిన విజయభాస్కర్-సుజాత దంపతులు విచ్చేసి ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి కోసం వెండి ఆభరణాలు వెండి చెమ్మెలు, రెండు దీపాలు, శ్రీవేంకటేశ్వరస్వామి ప్రతిమలు ఉన్నట్లు దాతలు వివరించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం అర్చకులు మాదవశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను దాతలకు అందజేశారు. ఈ దేవాలయ చైర్మన్ ఆడెపు ఉమామహేశ్వరి,పలువురు సభ్యులు పాల్గొని శ్రీస్వామి వారికి వెండి ఆభరణాలు ప్రతిమలు సమర్పించిన దాతలకు ఆమె దన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఆలయంకు విచ్చేసి భక్తులు కూడ పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీపై వీడియో కాన్ఫరెన్స్

**కొడంగల్,జూలై 17ప్రభాతవార్త** రైతు రుణమాఫీకి సంభందించి గురువారం వీడియోకాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నట్లు వ్యవసాయశాఖ సహయ సంచాలకులు శంకర్ రాథోడ్,ఏఈఓ రమేష్ రాథోడ్ తెలిపారు.బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతు మండల పరిధిలోని పర్సాపూర్ రైతువేదికలో గురువారం సాయంత్రం 3 గంటలకు రైతు నేస్తంలో భాగంగా పంట రుణమాఫీపై రైతులను ఉద్దేశించి సీఎం ప్రసంగించనున్నట్లు తెలిపారు.ఇందుకుగాను రైతులు సరైన సమయనికి హాజరుకావాలని సూచించారు.

## బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ విజయ్‌కుమార్

**జిల్లెడు చౌదరిగూడ, జులై 17,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల ఎస్ఐగా విజయ్‌కుమార్ బుదవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సక్రం రాయుదుర్గంకు బదిలపై వెల్లడం వల్లన్న రాయదుర్గం నుంచి విజయ్‌కుమార్ జిల్లెడు చౌదరిగూడ ఎస్ఐగా బదిలిపై వచ్చారు. ఈ సందర్బంగా ఎస్ఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలో శాంతిబద్రతలు కాపాడేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎలాంటి అలజడులు జరగకుండ చూస్తానని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని ఆయన పెర్కోన్నారు.

## నేడు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**బొంరాస్‌పేట్,జూలై 17ప్రభాతవార్త** రైతు రుణమాఫీకి సంభందించిన డబ్బులను గురువారం రైతుల ఖాతాల్లో ప్రభుత్వం నేరుగా వేస్తున్న క్రమంలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చి త్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాంగ్రేస్ మండల పార్టీ అద్యక్షులు నర్సిములుగౌడ్ తెలిపారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు తెలంగాణా రాష్ట్రవ్యవసాయ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాల్సిన రోజు అన్నం పెట్టే రైతును అప్పుల ఊబి నుంచి ఆశల సాగు క్షేత్రం వైపు నడిపించే ఒక బృహత్తర సాహస నిర్ణయం సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని అన్నారు. రైతు రుణమాఫీ పథకం ఉదయం బొంరాస్‌పేట్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఉదయం 10 గంటలకు పాలాభిషేకం చేయనున్నట్లు తెలిపారు. ఇందుకుగాను మండల కాంగ్రేస్ నాయకులు,కార్యకర్తలు,రైతులు,మహిలా నాయకులు యువజన కాంగ్రేస్ నాయకులు పెఎద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఎస్ఐ రామునాయక్ జవహార్‌నగర్‌కు బదిలీ

**ఘట్‌కేసర్, జూలై 17, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ ఎస్ఐ రామునాయక్ బదిలీ అయ్యారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో రెండున్నర సంవత్సరాల పీటు ఎస్ఐగా విధులు నిర్వహించిన రామునాయక్ జవహార్‌నగర్ పీఎస్‌కు బదిలీ అయ్యారు. ఈమేరకు రామునాయక్‌ను బదిలీ చేస్తూ రాచకొండ కమీషనర్ సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా ఇన్‌స్పెక్టర్ సైదులు ఎస్ఐ రామునాయక్‌ను శాలువా, పూలదండలతో సన్మానించి వీడ్కోలు పలికారు. పీఎస్‌లో రామునాయక్ ఎస్ఐగా అడ్మిన్‌గా అందించిన సేవలు ప్రశంసనీయమని సీఐ పేర్కొన్నారు.

## కుష్టురోగుల చలనశీలత సమస్యలపై అవగాహన

**ఘట్‌కేసర్, జూలై 17, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు లెప్రా సొసైటీ అనే ఎన్‌జీఓ ద్వారా హైదరాబాద్ నల్లకుంటలోని లెప్రా-సీడీసీసీని సందర్శించారు. కుష్టువ్యాధితో బాధపడుతున్న రోగులు ఎదుర్కొంటున్న చలనశీలత సమస్యలను విద్యార్థులు తెలుసుకోవడానికి ప్రయత్నించారు. విద్యార్థులు రోగుల సమస్యలను తమ ప్రాజెక్టులో భాగంగా అభివృద్ధి చేయాల్సిన వినూత్న పరిష్కారాల కోసం వాటిని సమస్య ప్రకటనలుగా తీసుకున్నారు. ఈసందర్శనను డిపార్ట్‌మెంట్ సెల్, సీఏడీ క్లబ్ నిర్వహించింది. మొదటి విడతలో భాగంగా 25 మంది విద్యార్థులు, అధ్యాపకులు అరుణ్‌రెడ్డి, ఎ.సురేశ్, లెప్రా సిబ్బంది కామేశ్వరరావు, స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ కె.శ్రీనివాస్‌చలపతి, డీన్ వి.విజయకుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన



**ఘట్‌కేసర్, జూలై 17, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లో బుధవారం మహిళా పోలీసులు డ్రగ్స్, సైబర్ క్రైమ్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు మహిళా పోలీసులు (డబ్ల్యుపీసీ)లు సైకిల్ పట్రోలింగ్ నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ సైదులు సూచన మేరకు విసిబుల్ పోలిసింగ్‌లో భాగంగా పీఎస్ నుంచి ఎన్ఎఫ్‌సీనగర్ కాలనీ వరకు సైకిల్‌పై వెళ్లి పలు చోట్ల రోడ్డు పక్కన ప్రజలకు డ్రగ్స్ వాడటంతో నష్టాలు, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## ఘనంగా తొలి ఏకాదశి పండగ

**అల్లాదుర్గం, జూలై 17, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో ఆశాడ తొలిఏకాదశి పర్వదినాన్ని భక్తులు భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు.అల్లాదుర్గంలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో, ముస్తాపూర్‌లోని రామాలయంలో, చిల్వరలోని రామాలయంలో భక్తులు ఉపవాస దీక్షలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీమహావిష్ణువు పాలకడిలలో యోగ నిద్రకు ఉపక్రమించే రోజునే తొలి ఏకాదశిగా జరుపుకుంటారని ఆర్చకులు పేర్కొన్నారు.

**కంగ్టిలో...**

**కంగ్టి, జూలై 17, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లోని ప్రజలు తొలి ఏకదాశి సందర్భంగా భజన కార్యక్రమాలు నిర్వహిం చారు. బుధవారం ఏకాదాశి సందర్భంగా గ్రామం పోలిమేర చుట్టు విట్టల రుక్మిణి నామంతో తిరిగి విఠలేశ్వరుక్మిణి మందిరాన్ని వచ్చి భజన కార్య క్రమాలు నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉప వాస ప్రార్థనలు నిర్వహించి మొక్కుబడులను చెల్లించుకున్నారు. గ్రామంలో చిన్న పెద్దతేడా లేకుండా భజనకార్యక్రమాలు నిర్వహించి తమ మొక్కుబడు లను చెల్లించుకున్నారు. అనంతరం ఆయా మందిరాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.



ఘణాపూర్‌లో పీర్ల ఊరేగింపు (ఘట్‌కేసర్‌లో దట్టీలు, పూలఅమ్మకాలు)

## ఘనంగా మొహర్రం వేడుకలు

**ఘట్‌కేసర్, జూలై 17, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలో బుధవారం మొహర్రం పండుగను ఘనంగా జరుపుకున్నారు. హిందు, ముస్లీంల మతసామ రస్యానికి ప్రతీకగా మొహర్రం వేడుకలను నిర్వహించారు. మొహర్రం మాసంలో పదవ రోజున హజరత్ ఇమాం హుసేన్‌ను స్మరించుకుంటూ పీర్లను ఊరేగిస్తారు. ఘట్‌కేసర్‌లో పీర్ల పండుగ సందర్భంగా పీర్లకు సమర్పించే దట్టీలు, కొబ్బర, పూదు, బెల్లం, వివిధ రకాల పూలదండల విక్రయాలు జోరుగా జరిగాయి. మంగళవారం రాత్రి అగ్నిగుండాలలో దూకడం, అగ్గిలో నడవడం హసై దూలా అంటూ హలావు ఆడటం చేశారు. పీర్ల కొట్టాలలో ఆలంను ప్రతిష్టించి నిత్యం ప్రార్థణలు చేస్తూ డప్పు శబ్దాల మధ్య పీర్లను వారం రోజులుగా ఊరేగింపుగా తిప్పుతున్నారు. ఘట్‌కేసర్, కొండాపూర్, ఎదులాబాద్, మర్రిపల్లిగూడ, ఘణాపూర్, చౌదరిగూడ, మక్తా, సాదత్‌ఆలీగూడ, వెంకటాపూర్, జోడిమెట్ల తదితర చోట్ల పీర్ల పండుగను ఘనంగా నిర్వహించారు. హిందూ, ముస్లీంలు కలిసి డప్పు శబ్దాలతో పీర్లను ఊరేగిస్తూ మత సామరస్యాన్ని చాటారు. హిందువులు తమ ఇళ్లలో వండిన మాంసం ఆహార పదార్థాలను పీర్లకు ప్యాతాలు ఇచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం రాత్రి ఎక్కువగా పీర్ల ఊరేగింపు జరగడంతో గ్రామాల్లో సందడి నెలకొంది. పీర్లు ఎత్తుకోవడానికి బాలురు ఉత స్రహం చూపగా ప్రజలకు నీటి సాక పోసి కొబ్బరి, పూలు, డబ్బులు, దట్టీలు కట్టారు. పీర్లపండుగ, తొలిఏకాదశి సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఘట్‌కేసర్ సీఐ సైదులు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**కొందుర్గులో.. మొహర్రం వేడుకలు**



కొందుర్గులో ఊరేగింపుగా వెలుతున్న పీర్లు

**కొందుర్గు, జూలై 17, (ప్రభాతవార్త) :** మొహర్రం వేడుకలను భక్తి శ్రద్దలతో గ్రామస్థులు ఘనంగా జరుపుకున్నారు. మొహర్రం పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలో ప్రతిష్టించిన పీర్లను బుధవారం సాయంత్రం ఊరేగింపు తీశారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరూ కులమతాలకతీతంగా పాల్గొని పీర్లను దర్శించుకున్నారు. ఆనందోత్సవాల మధ్య పురుషులు అలావు ఆటలు ఆడగా, మహజళలందరూ బతుకమ్మ ఆటలను ఆడుకుంటూ మొహర్రం సంబరాలను జరుపుకున్నారు. మిఠాయి దుకాణాలు, పిల్ల ఆట వస్తువుల దుకాణాలు ఏర్పాటు చేయటంతో జాతర మాదిరిగా కన్పించినది ఈ కార్యక్రమంలో మాజీ మండల వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, వివిధ పార్టీల నాయకులు బోరిగ నరేందర్, సీలం లింగం, వేణుగోపాల్, ఎస్.శ్రీనివాస్, దుర్గని శ్రీను, ఎం.డి. శబ్బీర్, మహ్మద్, టి.గోపాల్, పోమల నర్సింములు, ప్రభాకర్, మత్తీక్, ఇబ్రహీం, ఖాజాపాష, శబ్బీర్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి, శ్రద్ధలతో తొలిఏకాదశి పూజలు



శివారెడ్డిగూడలో సాముహిక సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహిస్తున్న దంపతులు

**ఘట్‌కేసర్, జూలై 17, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలో తొలిఏకాదశి పర్వదినాన్ని భక్తి, శ్రద్దలతో జరుపుకున్నారు. ఆషాడ శుక్ల ఏకాదశిని తొలి ఏకాదశిగా పరిగణించి హిందు పండుగలలో మొదటి పర్వదినంగా జరుపుకున్నారు. ఉత్తరాయణం ముగిసి దక్షణాయంలో పండుగలు ఎక్కువగా ఉండటంతో లంఖణం పరమ ఔషధంగా ఉపవాసదీక్షకు నాందిగా తొలిఏకాదశిని జరుపుకున్నారు. ఉదయం నుంచే భక్తులు దేవాలయాలకు దైవధర్శనాలు చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఘట్‌కేసర్, వేమనానగర్, కొండాపూర్, శివారెడ్డిగూడ, ఎన్ఎఫ్‌సీనగర్, ఎదులాబాద్, చౌదరిగూడ, వెంకటాద్రిటౌన్‌షిప్, విజయపురికాలనీ, ఘణాపూర్, వెంకటాపూర్, మక్తా తదితర గ్రామాల్లో తొలిఏకాదశి పండును భక్తితో నిర్వహించారు. భక్తులు విష్ణుమూర్తిని సేవిస్తూ ఉపవాస దీక్షలు చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని శ్రీదండ్లగడ్డ ప్రసన్న వీరాంజనేయస్వామి ఆలయంలో సాముహిక సత్యనారాయణస్వామి వ్రతం ఆచరించారు. అర్చకులు వరదారాజులు ఆధ్వర్యంలో పలువురు దంపతులు వ్రతంలో పాల్గొని స్వామికి భక్తి, శ్రద్దలతో పూజలు జరిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొంతం రాంరెడ్డి, సభ్యులు కొంతం అంజిరెడ్డి, కొంతం నర్సింహ్మారెడ్డి, బద్దం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేయర్‌కు చైర్‌పర్సన్ పావనియాదవ్ సన్మానం



మేయర్ అజయ్‌యాదవ్‌ను సన్మానించి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనిజంగయ్యయాదవ్

**ఘట్‌కేసర్, జూలై 17, ప్రభాతవార్త:** బోడుప్పల్ నగరపాలక సంస్థ మేయర్‌గా ఎన్నికైన తోటకూర అజయ్‌యాదవ్‌ను ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బోడుప్పల్‌లోని ఆయన నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. అజయ్‌యాదవ్ ఆధ్వర్యంలో బోడుప్పల్ మరింత అభివృద్ధి జరుగుతుందని, పేదప్రజలకు అవినీతి రహిత పాలన అందిస్తారని ఆమె ఆకాంక్షించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మాజీ వార్డుసభ్యులు సల్లూరి నర్సింగ్‌రావు ఉన్నారు.

## గజ్వేల్ పట్టణంలో షర్బత్ పంపిణీ

**గజ్వేల్, జూలై 17 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలో మొహర్రం పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి మహ్మద్ ఇక్బాల్, నాయకుడు సయ్యద్ మతీన్ ఆధ్వర్యంలో శర్బత్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ముస్లింలు సంతోషంగా జరుపుకునే పండుగ మొహర్రం అని, ప్రతి సంవత్సరం మొహర్రం పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.



నియామకపత్రం అందుకుంటున్న మేకల దాసు

## కాంగ్రెస్ జిల్లా ఎస్‌సీ సెల్ కన్వీనర్‌గా మేకల దాసు

**ఘట్‌కేసర్, జూలై 17, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఎస్‌సీ సెల్ కన్వీనర్‌గా మేకల దాసు నియమితులయ్యారు. ఘట్‌కేసర్‌కు చెందిన మేకల దాసు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా కొన్ని సంవత్సరాలుగా ఉంటూ కాంగ్రెస్‌పార్టీకి సేవలందిస్తుండటంతో జిల్లా ఎస్‌సీ సెల్ కన్వీనర్‌గా నియమించారు. ఈమేరకు మేడ్చల్ జిల్లా ఎస్‌సీ సెల్ చైర్మన్ పతి కుమార్ చేతుల మీదుగా మేకల దాసు నియామకపత్రం అందుకున్నారు. ఈసందర్భంగా దాసు మాట్లాడుతూ ఏఐసీసీ ఎస్‌సీ సెల్ చైర్మన్ రాజేశ్ లిలోథియా, టీపీసీసీ ఎస్‌సీ విభాగం చైర్మన్ నగరిగారి ప్రీతం, జిల్లా చైర్మన్ కుమార్‌ల నాయకత్వంలో ఎస్‌సీ విభాగం పటిష్టతకు కృషి చేస్తామని తనకు జిల్లా కన్వీనర్ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మేయర్ అజయ్‌యాదవ్‌కు సన్మానం



మేయర్ అజయ్‌యాదవ్‌ను సన్మానిస్తున్న రూప్‌సింగ్‌నాయక్

**ఘట్‌కేసర్, జూలై 17, ప్రభాతవార్త:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా ఎన్నికైన తోటకూర అజయ్‌యాదవ్‌ను మాజీ సర్పంచ్ రూప్‌సింగ్‌నాయక్ సన్మానించారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్-మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మి దంపతుల కుమారుడు అజయ్‌యాదవ్ బోడుప్పల్ నూతన మేయర్‌గా మెజారిటీ కార్పొరేటర్ల మద్దతుతో ఎన్నికైన విషయం తెలిసిందే. ఈమేరకు ఘట్‌కే సర్ మండలం ఘణాపూర్ మాజీ సర్పంచ్ నానావత్ రూప్‌సింగ్‌నాయక్ బోడుప్పల్‌లోని మేయర్ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట మేడ్చల్ జిల్లా ఎన్ఎస్‌యుఐ కార్యదర్శి నానావత్ శివాజీనాయక్, నాయకులు రామావత్ చందర్‌సింగ్‌లు ఉన్నారు.

## ఘట్‌కేసర్‌లో రైల్వేవంతెన పనులు 10 నెలల్లో పూర్తి చేస్తాం

### - డిజైన్ మ్యాపింగ్, కూలీలు రాక ఆలస్యం: సత్తిరెడ్డి



ఆర్‌ఓబీ పనుల ప్రగతిని తెలియజేస్తున్న కాంట్రాక్టర్ సత్తిరెడ్డి

**ఘట్‌కేసర్, జూలై 17, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో రైల్వేవంతెన నిర్మాణ పనులు మరో 10 నెలల్లో పూర్తి చేసి అప్పగిస్తామని కాంట్రాక్టర్ సత్తిరెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్‌లో రైల్వేగేటు వద్ద ఆయన ఆర్‌ఓబీ పనుల ప్రగతిని నాయకులకు, ప్రజలకు తెలియజేశారు. వంతెన పనులను రెండు రోజుల క్రితం తిరిగి ప్రారంభించామని, కావాలని ఆలస్యం చేయలేదన్నారు. ఆరునెలల నుంచి వంతెన పిల్లర్ డిజైన్ కోసం మ్యాపింగ్ చేయడంలో అధికారులు ఆలస్యం చేశారని గేటు వద్ద వంతెన మలుపు ఉండటంతో పిల్లర్ డిజైన్ టర్నింగ్ చేసి రూపొందించారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కూలీలు పశ్చిమబెంగాల్‌కు వెళ్లారని కొల్‌కత్తాలో ఎన్నికలకు హోర్డింగ్స్, ఫ్లెక్సీ పనులు చేయడానికి వెళ్లారని తిరిగి రావడంలో ఆలస్యం చేశారని తెలిపారు. మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ వంతెన పనుల విషయమై తరచుగా తనకు పోన్ చేసి పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతునా న్రని సత్తిరెడ్డి పేర్కొన్నారు. ఆర్‌ఓబీ పనుల్లో జాప్యం అవుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తొందరగా పూర్తి చేయాలని సహకారం ఉంటుందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేశ్‌యాదవ్, మున్సిపల్ ప్రజాప్రతినిధులుచ నాయకులు వంతెన విషయమై తనకు సహకరిస్తున్నారని రెండు రోజుల క్రితమే తిరిగి మొదలు పెట్టామని వచ్చే మే నెల వరకు వంతెన పనులను పూర్తి చేసి అప్పగిస్తామని కాంట్రాక్టర్ సత్తిరెడ్డి హామీ ఇచ్చారు.

## బేషరతుగా రైతుబుణమాఫీ అమలు చేయాలి

**ఘట్‌కేసర్, జూలై 17, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏలాంటి షరతులు విధించకుండా ఋణమాఫీ చేయాలని బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు-మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్‌లోని బిజెపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఋణాలు రీషెడ్యూల్ చేయించుకున్న రైతులకు కూడా ఋణమాఫీ అమలు చేయాలని, ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఏలాంటి షరతులు లేకుండా రెండు లక్షల ఋణమాఫీ అమలు చేయాలన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న రైతులకు ఋణమాఫీ చేస్తామని సీఎం ప్రకటించడం అన్యాయమని విమర్శించారు. గత పది సంవత స్రరాల నుంచి తెల్ల రేషన్ కార్డులు జారీ చేయలేదని రైతుల కుటుంబాలలో ఒక్కరికి ఋణమాఫీ చేస్తామని చెప్పడం సరికాదని, గత బీఆర్ఎస్ సర్కార్ లాగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతులకు వ్యతిరేకంగా పని చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తెలిపారు. ఈసమావేశంలో జిల్లా ఎస్‌సీ మోర చఅధ్యక్షులు కప్పరగళ్ల కరుణాకర్, నాయకులు గొంగళ్ల బాలేష్, గుండె నరేశ్, వీరారెడ్డి, సత్యనారాయణరెడ్డి, విక్రాంత్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో ఉచిత వైద్య శిబిరం

**సదాశివపేట, జూలై 17, ప్రభాతవార్త:** పట్టణంలోని కోట హనుమాన్ ఆలయంలో బుధవారం మెడిస్టార్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. పట్టణంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకున్నారు. శిబిరానికి చేరుకున్న ప్రజలకు ఆసుపత్రి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మెఇస్టార్ ఆసుపత్రి డాక్టర్ పోల విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## ప్రాచీన శివాలయంలో తొలి ఏకాదశి పూజలు

**మెదక్ అర్బన్, జూలై 17 ప్రభాతవార్త:** తొలి ఏకాదశి పురస్కరించుకొని మెదక్ పట్టణంలోని ప్రాచీన శివాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవాండ్ల సాయిబాబా కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో పూజా క్యాక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా డివిజన్ అధ్యక్షులు దేశాయిపేట లింగమూర్తి శర్మ, జిల్లా కార్యదర్శి వైద్య శ్రీనివాస్, పోద్దారి నరేందర్, రామేశ్వరప్రసాద్ శర్మ, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పంటబీమాకు విప్లవాత్మక సామర్థ్యాన్ని తీసుకువస్తోన్న క్షేమ యొక్క విస్తృత శ్రేణి సాంకేతికత

క్షేమ జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ తమ యాజమాన్య క్షేమ ప్లాట్‌పారమ్‌కు నవీకరించబడిన వెర్షన్‌ను అందిస్తోంది. తద్వారా ఈ ఖరీఫ్ సీజన్ కోసం తమ పంటబీమా ఉత్పత్తి అయిన సుకృతిని కొను గోలు చేసే ప్రక్రియను మరింత సులభతరం చేస్తుంది. ప్రకృతితోపాటు ఈ ఆధునీకరణలు మరింత సామర్థ్యాన్ని తీసుకురావడంతోపాటు తమ ఖరీఫ్ పంటను ప్రమాదా నుంచి రక్షించుకోవాలని చూస్తున్న భారత దేశంలోని కోట్లాది మంది రైతులకు సేవా డెలివరీని మెరుగుపరుస్తాయి.